
www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 11 జూన్ 2023

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





పోర్టు కార్మికులకు మద్దతుగా ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు

కృష్ణపట్నం పోర్టు కార్మికులకు మద్దతుగా శనివారం ఉదయం నగరంలోని అపోలో సెంటర్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తూ సిఐటియు నాయకులు ప్రచార కార్యక్రమం చేశారు. కృష్ణపట్నం పోర్టు కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న పోరాటానికి మా సంపూర్ణమైన మద్దతు ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, రూరల్ సిఐటియు కార్యదర్శి కిన్నెర కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆర్ శ్రీనివాసులు, సిఐటియు పట్టణ నాయకులు కే సతీష్, శ్రీనివాసులు రెడ్డి, ఎస్ కే ఫయాజ్, సంపూర్ణమ్మ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న నాయకులు

టిడిపిలో కొత్త జోష్..!

- ముగ్గురు వైసిపి ఎంఎల్ఎల ఆగమనం
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన చంద్రబాబునాయుడు
- టిడిపి ఆఫీసులో 'ఆనం'
- లోకేష్ పాదయాత్రలో 'మేకపాటి'
- 'కోటంరెడ్డి'తో టిడిపి భేటి

నెల్లూరు జిల్లా రాజకీయాలు మరింత వేడెక్కాయి. ముగ్గురు వైసిపి బహిష్కరణ నేతలు టిడిపి తీర్థం పుచ్చుకోడానికి సిద్ధమయ్యారు. అనధికారికంగా ఆపార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. శనివారం ఆసక్తి రాజకీయాలు పరిణామాలు చోటు కేసుకున్నాయి. వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం చంద్రబాబునాయుడుని కలిశారు. శనివారం టిడిపి కార్యాలయానికి వెళ్లారు. ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నారు. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో టిడిపి నేతలు భేటి అయ్యారు. ముగ్గురు నేతలు టిడిపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ పరిణామాలు టిడిపిలో జోష్ నింపాయి.


టిడిపి జిల్లా కార్యాలయంలో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఎంఎల్ఎ 'ఆనం', టిడిపి నేతలు


ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో టిడిపి నేతలు


ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వైసిపి నుంచి బహిష్కరించిన ముగ్గురు టిడిపి ఎంఎల్ఎలు తీర్థం పుచ్చుకోడానికి సిద్ధమయ్యారు. ముగ్గురు ఎంఎల్ఎ లను టిడిపిలో చేర్చుకోడానికి ఆపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నెల్లూరు ఉమ్మడి జిల్లాలో మొత్తం పది నియోజకవర్గాలున్నాయి. అందులో పది స్థానాలను 2019 ఎన్నికల్లో వైసిపి గెలుచుకుంది. వైసిపి ప్రభుత్వం, జగన్ విధానాలు నచ్చక కొద్ది రోజులుగా ముగ్గురు ఎంల్ఎలు విమర్శలు చేస్తున్నారు. దీంతో ఒకటన్నర నెల క్రితం వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సస్పెండ్ చేశారు. అప్పటి నుంచి వెంకటగిరి, ఉదయగిరి, నెల్లూరు రూరల్ఎంఎల్ఎలు టిడిపిలో చేరుతారని ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో శుక్ర, శ:నివారాల్లో రాజకీయ పరిణామాలు ఊపందుకున్నాయి. వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో చంద్రబాబునాయుడు నివాసంలో భేటి అయ్యారు. సుమారు గంటపాటు వివిధ అంశాలు చర్చించినట్లు తెలిసింది. పార్టీలోకి వస్తానని చెప్పడంతో ఆందుకు అయన సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని, అటు తరువాత అధికారికంగా పార్టీలో చేరాలని చంద్రబాబునాయుడు కోరినట్లు తెలిసింది. శనివారం నెల్లూరు వచ్చిన ఆయనను టిడిపి సీనియర్ నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, బీద రవిచంద్రలు మరికొందరు నేతలు సంతపేటలోని నివాసానికి వెళ్లి భేటి అయ్యారు. తాను టిడిపిలోకి వస్తానని, కలిసి పనిచేస్తానని ప్రకించారు. అవసరమైతే ఎంఎల్ఎ పదవికి రాజీనామా చేస్తానని మీడియాతో ప్రకటించారు. టిడిపి నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. టిడిపి విజయం కోసం పనిచేస్తానని, చంద్రబాబునాయుడు సిఎం కావడం ఖాయమన్నారు. అక్కడ నుంచి ఆయన నేరుగా టిడిపి నేతలతో కలిసి ఎన్‌టిఆర్ భవన్‌కు చేరుకున్నారు. ఆయనకు ఆపార్టీ నేతలు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ సినీనటుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం టిడిపి ఆత్మకూరు నేతలతో సమావేశమయ్యారు. ఆదివారం ఆత్మకూరులో శ్రీధర్‌రెడ్డి గార్డెన్‌లో టిడిపినేతలు, తన అనుచరులతో ప్రత్యేక సమావేశం కానున్నారు. అంతకు ముందు టిడిపి సీనియన్ నేత అమర్‌నాథ్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మాగుంట లేవుట్‌లోని నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ టిడిపి నేతలకు ఆయన స్వాగతం పలికారు. ప్రత్యేకంగా భేటి అయ్యారు. లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలిపి, పాల్గొన నున్నారు. టిడిపిలో చేరడానికి సిద్ధపడినట్లు తెలిపారని తెలిసింది. ఇప్పటికే కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి టిడిపిలో కొనసాగుతున్నారు. .ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి బద్వేల్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్న నారా లోకేష్‌ను కలిశారు. తాను టిడిపిలో చేరుతానని చెప్పారు. అందుకు అయన సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. అర్థగంట ప్రత్యేకంగా భేటి అయ్యారు. తన నియోజకవర్గంలో పాదయాత్రను విజయవంతం చేస్తానని, టికెట్ ఇస్తే పోటీ చేస్తానని, లేదంటే ఎవరికి ఇచ్చినా పనిచేస్తానని మీడియాకు తెలిపారు. ముగ్గురు ఎంఎల్ఎలు తాము టిడిపిలో చేరడానికి సిద్ధమైనట్లు తెలిసింది. అనధికారికంగా టిడిపిలో చేరినట్లు చెబుతున్నా టెక్నికల్ సమస్యను దృష్టిలో పెట్టుకొని టిడిపిలో చేరిన వెంటనే ఎంఎల్ఎలుగా రాజీనామా చేయాలని యోచనలో ఉన్నారని సమాచారం. ఎంఎల్ఎల రాకతో టిడిపిలో జోష్ కనిపిస్తోంది. పార్టీలోని కొందరు నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు.


లోకేష్ పాదయాత్రలో ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

నేడు జెఎస్ ట్రస్ట్‌లో రాష్ట్ర సదస్సు..!

ప్రొఫెసర్ నాగేశ్వర్, పి.వి.రమేష్ హాజరు


జెట్టి శేషారెడ్డి (ఫైల్)

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి : ప్రజావైద్యులు డాక్టర్ జెట్టి శేషారెడ్డి సంస్మరణలో భాగంగా 13వ స్మారక రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం 9.30గంటలకు నెల్లూరు నగరంలోని డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు జెఎస్ ట్రస్ట్ నిర్వాహణ కమిటీ కన్వీనర్ నగేష్ తెలిపారు. ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ "జాతీయ వాదం-ప్రస్తుత పోకడలు" అంశంపై ప్రసంగిస్తారని, ఆంధ్రప్రదేశ్ మాజీ వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ పి.వి. రమేష్ "ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య వ్యవస్థ - రేపటి అవసరాలు - ప్రభుత్వ బాధ్యత" అంశంపై ప్రసంగిస్తారన్నారు. విశిష్ట అతిథిగా మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం హాజరవు తారన్నారు. డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ బి.రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగే ఈ సదస్సును డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం, డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల, ప్రజా ఆరోగ్య వేదిక, జన విజ్ఞాన వేదిక, ఎ.పి.మెడికల్ అండ్ సేల్స్ రెప్స్ యూనియన్, యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్, యుటిఎఫ్ సంయుక్తంగా నిర్వహిస్తు న్నాయన్నారు. సదస్సు జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

విద్యార్థులకు 'విపిఆర్' కిట్స్..!



కిట్లు అందజేస్తున్న వేమిరెడ్డి దంపతులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

విపిఆర్ విద్యా సంస్థల్లో చదువుతోన్న విద్యార్థులను వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి వేమిరెడ్డిప్రశాంతి చదువుకు ఉపయోగపడే కిట్స్ అందజేశారు. వి.పి.ఆర్. ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న వి.పి.ఆర్. విద్యలో శనివారం నిర్వహిం చిన కార్యక్రమంలో దంపతులు 2023-24 విద్యా సంవత్సరానికి గాను, కిట్స్ (బ్యాగులు, పుస్తకాలూ, షూస్ మొదలైనవి) పంపిణీ చేశారు. విద్యార్థులను ఉద్దేశించి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిభా వంతులైన పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలనే సదుద్దేశంతో ఈ పాఠశాలను స్థాపించామన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో, బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లా డుతూ, విద్యార్థులందరికీ నైతిక విలువలతో కూడిన విద్య బోధిస్తున్నామని తెలిపారు. ఈ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థికి, పై చదువుల్లో తమవంతు సహాయం అందిస్తామని తెలిపారు. విద్యార్థుల క్రమశిక్షణ, చదువు విషయంలో తల్లిదండ్రులు రాజీ పడరాదన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు డివిజన్ జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వ ర్యంలో స్థానిక విప్పగుంట రోడ్డులోని గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. సేవాసమితి కార్యదర్శి శీలం వెంకటేష్ మాట్లాడారు. దాతల సహకారంతో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు చనమాల శ్రీనివాసరావు విశ్వ, మైత్రేష్, నితీష్ పాల్గొన్నారు.

మాలకొండ ఆదాయం రూ. 13 లక్షలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం శనివారం భక్తులతో రద్దీగా దర్శనమిచ్చింది. ఉదయం నుంచి క్యూలైను భారీగా ఉంది. భక్తుల నుంచి వివిధ మార్గాల్లో రూ. 13,21,515 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణా ధికారి కెబి శ్రీనివాసరావు తెలిపారు. అందులో ప్రత్యేక దర్శనం 4824 మంది దర్శించుకోగా, రూ. 4,82,400, అన్నదానంకు రూ. 3,75,470, విరాళాలు రూ. 48, 100తో పాటు వాహనపూజలు, తదితరాల ద్వారా ఆదాయం వచ్చినట్లు వివరించారు.

14 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

ప్రజాశక్తి-నెల్లూరు : వేసవిలో విద్యుత్ సరఫరాలో కలిగే అంతరాయాలను అధిగమించేందుకు నగర పరిధిలో 14 ఇప్రూవెంట్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు నగర ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎ.సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విద్యుత్ భవన్‌లోని ఆయన ఛాంబర్‌లో మీడియాతో మాట్లాడారు. దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పర్యవేక్షక ఇంజినీర్ సహ కారంతో నగరంలో గడిచిన వారం రోజుల్లో లో ఒల్టేజ్ ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆ సమస్యను అధి గమించేందుకు 14 ఇంప్రూవ్మెంట్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీధర్, మధుసూదన్ రెడ్డి ,కిరణ్ పాల్గొన్నారు.



చిట్టేపల్లిలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి - పొదలకూరు :ఆగ్నేష్ మల్టీ పర్పస్ అండ్ డెవలపర్స్ సేవలను ప్రతి గ్రామంలో విస్తరిస్తామని సొసైటీ అధ్యక్షులు ఎస్ వి ప్రసాద్, మైకేల్ తెలిపారు. పొదల కూరు మండలం, చిట్టెపల్లిలో ఆగ్నేష్ డెవలపర్స్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో పలు మొక్కలు నాటారు.వృద్ధులు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ప్రసాద్, సురేష్,వాసు, రాకేష్,లక్ష్మణ్, కిరణ్ పాల్గొన్నారు.

ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు..!

'ఆనం'తోపాటు టిడిపి అగ్రనేతలు హాజరు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సినీ నటుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు. భారీ కేక్ కట్ చేశారు. సీనియర్ నేతల వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి టిడిపి కార్యాలయానికి వచ్చి బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఆనం పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బాలకృష్ణ నటుడిగా, టిడిపి నాయకుడిగా అంతకుమించి తల్లి పేరుతో బసవతారకం కేన్సర్ హాస్పిటల్ చైర్మన్ గా కొన్ని లక్షల మంది కేన్సర్ బాధితులకు సేవలు అంది స్తున్నారన్నారు. బాలకృష్ణ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సినీ రాజకీయ రంగాలలో సేవలు అందించడానికి ఆ భగవంతుడు ఆశీస్సులు ఉండాలని ఆపార్టీ నేతలన్నారు. . కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ మంత్రి, సీనియర్ నేత అమర్నాథ్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రయాదవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, మాలెపాటి సుబ్బా నాయుడు, బొమ్మ సురేంద్ర, జెన్ని రమణయ్య, బుల్లెట్ రమణయ్య పాల్గొన్నారు. భారీ ఎత్తున బాణసంచా కాల్చారు. కేక్ కట్ చేశారు. జై బాలయ్య నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది.


బాలయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేస్తున్న ఎంఎల్ఎ 'ఆనం' టిడిపి నేతలు

మంత్రి 'కాకాణి'కి అభినందనలు

ప్రజాశక్తి -పొదలకూరు : రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి ఎంఎల్‌శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు పలువురి నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థలో చోటు చేసుకుంటున్న మార్పులు ..వాటి పరిణామాలు" అనే అంశంపై అధ్యయనం చేసి తయారు చేసిన నివేదికను శుక్రవారం ఓ సాధారణ విద్యార్థిలా యూని వర్శిటీ అధికారులకు సమర్పించారు. ఈ నేపథ్యంలో ఆయన చేసిన పరిశోధనకు గానూ డాక్టరేట్ అందజేశారు. డాక్టరేట్ అందుకున్న మంత్రి కాకాణికి కలెక్టర్ ఎం హరి నారాయణన్ అభినందనలు తెలిపారు. వి ఎస్ యు వి సి ప్రొఫెసర్ సుందరవల్లి, రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి, వైవా కమిటీ చైర్మన్ నాగేశ్వర రావు, పలువురు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపినవారిలో ఉన్నారు.


మంత్రి కాకాణికి అభినందనలు తెలుపుతున్న విఎస్‌యు విసి సుందరవల్లి

స్వర్ణాల చెరువు పరిశుభ్రతకు చర్యలు : మేయర్

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని బారాషహీద్ దర్గా స్వర్ణాల చెరువు ఘాట్ ను నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ పరిశీలించారు. రెండు రోజుల కిందట ముస్లిం మత పెద్దలు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని దర్గామిట్ట బారాషహీద్ దర్గా స్వర్ణాల చెరువు నందు గుర్రపుడెక్క ఎక్కువగా చేరుకుని అపరిశుభ్రంగా ఉందని స్వర్ణాల చెరువును పరిశీలించి సమస్యను పరిష్కరించాలని మేయర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ క్రమంలో స్వర్ణాల చెరువును కార్పోరేషన్ అధికారులతో కలిసి శనివారం సందర్శించారు. మేయర్ మాట్లాడుతూ ముస్లిం మత పెద్దల కోరిక మేరకు బారాషాహీద్ దర్గా స్వర్ణాల చెరువు పరిసర ప్రాంతాల్ని పరిశీలించడం జరిగిందని, గత రెండు రోజులు క్రితం తనను కలిసినప్పుడు బారాషాహిత్ దర్గాలో స్వర్ణాల చెరువులో గుర్రపుడెక్క ఉండడం పరిసర ప్రాంతాల్లో ఎక్కువ చెత్త చేరిందని, ప్రత్యేక శ్రద్ధతో స్వర్ణాల చెరువు ప్రాంతాన్ని శుభ్రం చేయిస్తామని అన్నారు.రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి బారాషహీద్ దర్గాకు రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయించారన్నారు. మొదటి నుంచి కూడా ముస్లిం సోదరులు ఏది అడిగినా శక్తివంచన లేకుండా కృషి సమస్యలను పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు.ఈద్గా కమిటీ ప్రెసిడెంట్ షకీల్ అహమద్, ఖతీబ్ హజరత్ అబూబకర్, మైనారిటీ నాయకులు షేక్ మస్తాన్, జెడ్పిటిసి కోఆప్షన్ సభ్యులు షేక్ అల్లా బక్షు, రియాజుద్దీన్, గయాజుద్దిన్, జవాదుల్లా, జిలాని, షంషుద్దీన్, రషీద్, రియాజ్, బషీర్, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


చెక్కును ఇఒకు అందజేస్తున్న దృశ్యం

రూ. లక్ష విరాళం అందజేత

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో ప్రతి శనివారం భక్తులకు నిర్వహించే అన్నదానానికి సంబంధించి తన వంతుగా కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి శనివారం రూ. లక్ష చెక్కును ఆలయ కార్యనిర్వ హణాధికారి కెబి శ్రీని వాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట వివిపాలెం, గుడ్లూరు, కందుకూరు మండలం, కందుకూరు పట్టణం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరశింహం, జనిగర్ల నాగరాజు, నార్నే రోశయ్య, దామా మల్లేశ్వరరావుతో పాటు నాయకులు ఉన్నారు.

ఇంటూరి రాజేష్ ఆధ్వర్యంలో...

ప్రజాశక్తి-కందుకూరు : ఇంటూరి రాజేష్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గ పరిధిలోని శింగరాయకొండ, కనుమళ్ల రోడ్డు వద్దన్ను దగ్గమిట్టలో 15వ తేదీన హాజరత్ మహబూబ్ సుభహాని గంధ మహోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిర్వాహకులకు రూ. 15000 విరాళాన్ని టిడిపి నెల్లూరు పార్ల మెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ గురువారం అందజేశారు.


విరాళం అందజేస్తున్న ఇంటూరి రాజేష్

'కెనరా' బ్యాంక్‌లో రుణమేళా

రూ.4 కోట్లు మంజూరు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : నెల్లూరు నగరంలోని కెనరా బ్యాంకు రీజినల్ కార్యాలయంలో మెగా రిటైల్ లోన్ ఎక్స్ పో జరిగింది. ఆశాఖ రీజినల్ మేనేజర్ ఎ.నాగరాజు శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ మెగా రిటైల్ లోన్ ఎక్స్ పోలో సుమారు 4 కోట్ల రూపాయల మేర విద్య, గహ నిర్మాణ, కార్లు, మార్టిగేజ్ రుణాలను తక్షణం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మెగా రిటైల్ లోన్ ఎక్స్ పో శనివారం, ఆదివారం రెండు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఎక్స్ పోలో ప్రజల సౌకర్యార్థం మారుతీ, హోండా, ఎం.జి.వి.డబ్ల్యూ. తదితర కార్ల కంపెనీ డీలర్లం దరనీ ఒక చోటకు తీసుకురావడం జరిగిందని తెలిపారు. కార్లు కొనుగోలు, విద్య, గహ నిర్మాణాలకు రుణాలు అవసరమైన వారు కెనరా బ్యాంకు శాఖలను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్ రామ్ కుమార్, కెనెరా కెనరా బ్యాంకు రీజినల్ కార్యాలయం సిబ్బంది, రిటైల్ అసెట్ హబ్ సిబ్బంది, జిల్లాలోని కెనెరా బ్యాంకు శాఖల మేనేజర్లు కస్టమర్లు పాల్గొన్నారు.



క్రిమినల్ కేసులు పెట్టడం సరికాదు

ప్రజాశక్తి-నెల్లూరు :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న కె.ఆర్ సూర్యనారాయణపై కమర్షియల్ టాక్స్ శాఖలో అవకతవకలకు పాల్పడ్డారని ఆ శాఖ అధికారులు ఆరోపణ చేయడమే కాకుండా ఏకంగా క్రిమినల్ కేసును పెట్టడం శోచనీయమని ఏపిజిఈఎ జిల్లా అధ్యక్షులు వై రమణారెడ్డి అన్నారు. శనివారం నగరంలోని ఏపిజిఇఎ జిల్లా కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహజంచారు. జిల్లా అధ్యక్షులు వై.రమణారెడ్డి మాట్లాడుతూ సంఘ ఉద్యమ కార్యాచరణ, ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై చర్చలు నిర్వహించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం కె.ఆర్.సూర్యనారాయణపై ఆగ్రహంగా ఉందని, ఇది ఎంత మాత్రమూ సమర్థనీయం కాదని, కె.ఆర్.సూర్యనారాయణ పట్ల ప్రభుత్వ వ్యవహారశైలిని పునఃపరిశీలించి కె.ఆర్.సూర్యనారాయణపై పెట్టిన అక్రమకేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాంప్రసాద్, సుజాతా బాయి , సుధాకర రెడ్డి, నాగరాజు , సతీష్, విజయ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి ఎంఎల్ఎతో ఆనం భేటీ

ప్రజాశక్తి-మర్రిపాడు



మండల కేంద్రంలోని ఎంఎల్ఏ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి స్వంత నివాసంలో వెంకటగిరి ఎంఎల్ఏ ఆనం రామనారాయణ రెడ్డి శనివారం భేటీ అయ్యారు. జూన్ 13న జిల్లాలో అడుగుపెట్టనున్న నారా లోకేష్ యువగళం పాదయాత్ర మండలంలోని కదిరినాయుడుపల్లి నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా ఏర్పాట్లపై ఉదయగిరి ఎంఎల్ఏ మేకపాటి చంద్రశేఖర్‌తో సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా నాయకులతో కలిసి యువగళం పాదయాత్రకు ఘనంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లపై మండల నాయకులతో మంతనాలు జరిపారు.

డిఆర్ఎం సానుకూల స్పందన

ప్రజాశక్తి-బిట్రగుంట : ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో ఆపుదల కోసం వైసిపి నాయకులు, బిట్రగుంట ప్రజలు చేసుకున్న విన్నపానికి విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారని, రాజ్య సభ సభ్యుడు బీద మస్తాన్ రావు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో బిట్రగుంటలో కొన్ని ట్రైన్లను నిలుపుదల చేశారని, వాటిని యథావిధిగా నిలుపుదల చేయాలని వాటితో పాటు ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్‌ను నిలుపుదల చేయాలని, బిట్రగుంట ప్రజలు చేసుకున్న విన్నపాన్ని రైల్వే డివిజనల్ మేనేజర్‌తో మాట్లాడారని, డిఆర్ఎం సానుకూలంగా స్పందించారన్నారు. ఎంపిటిసి ఏకే సుందర్‌రాజ్, మైనార్టీ నాయకులు షమీవుల్లా, తదితరులున్నారు.

అంగన్వాడీ కేంద్రంలో వైద్యశిబిరం

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో శనివారం వెంగళరావు నగర్ కొత్త శివాలయం దగ్గర అంగన్వాడి కేంద్రంలో వైద్యశిబిరం నిర్వహించారు. వెంగళరావు నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ రమ్య మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, కిషోర్ బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ప్రతిఒక్కరూ క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని, గర్భిణులు రక్తహీనత లేకుండా చూసుకోవాలని, లింగవివక్షత ఉండ రాదని అవగాహన కల్పించారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ వారు ఐరన్ ఫోలిక్, కాల్షియం, విటమిన్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రసాద్, ఎ.ఎన్.ఎంలు, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



12న ఓరియంటేషన్ క్లాసులు

ప్రజాశక్తి -కావలి : పోలీసెట్ రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులకు, స్పాట్ అడ్మిషన్స్‌కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు జూన్ 12న సోమవారం నుండి ఒరియంటేషన్ క్లాసులు ప్రారంభం కానున్నవని కావలి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుషీల్ కుమార్ ప్రియా ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని రిజిస్టర్ చేసుకున్న విద్యార్థులు ఉపయోగించుకోవాలని అయన కోరారు. కంప్యూటర్ ల్యాబ్‌లో ఫండమెంటల్స్, మాథమ్యాటిక్స్‌లో కాన్సెప్ట్స్, ఫిజిక్స్‌లో బేసిక్స్, టేబుల్ టెన్నిస్ కోచింగ్, క్విజ్, ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంకా మరెన్నో ఇన్నోవేటివ్ కాన్సెప్ట్స్, రాష్ట్రంలోనే కావలి పాలిటెక్నిక్‌లో గొప్పగా నెలకొల్పిన ల్యాబ్స్ పరిశీలన కలవన్నారు. ఏ బ్రాంచ్ చేరే వాళ్లైనా, ఏ కాలేజీలో చేరే వాళ్లైన ఈ అవకాశాన్ని ఉయోగించుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9949022772, 7382219762, 9849203455, 8328095743 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

రమణయ్యకు 'భారత సేవారత్న'

ప్రజాశక్తి-ఉదయగిరి : భారత సేవారత్న అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని ఫడ్స్ డైరెక్టర్ పి వి రమణయ్య పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ హైదరాబాదులోని చందానగర్‌లో జరిగిన హెూలీ ప్రిన్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రవీణ్ వారి ఆధ్వర్యంలో జరిగిన జరిగిన ఫంక్షన్‌లో వివిధ సాంస్కృతిక సామాజిక రంగాలలో పనిచేసిన స్వచ్ఛంద సేవా సంస్థల అందజేసిన అవార్డులో భాగంగా గత 30 సంత్సరాలుగా నెల్లూరు జిల్లాలో ఉదయగిరి ప్రాంతంలో సామాజిక సమస్యలపై పర్యావరణము ఉపాధి హామీ మహిళా సమస్యలపై పనిచేసిన ఫడ్స్ స్వచ్ఛంద సేవా సమితి డైరెక్టర్ పివి రమణయ్యకు బలగం సినీ సిబ్బంది సహదేవ్ వారి బృందం సేవా భారత ఉత్తమ సేవారత్న అవార్డులను అందుకున్నట్లు తెలిపారు. అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా సమస్యలపై మరింత పటిష్టంగా పనిచేసేందుకు తన కృషి చేస్తామన్నారు.

హౌసింగ్ కాలనీని ఉపయోగకరంగా చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : కోట్లాది రూపాయలు విలువ చేసే పాత పోలీస్ హౌసింగ్ కాలనీలు శిథిలావస్థకు చేరిన వాటిని ప్రభుత్వనికి లేక ప్రజలకు పనికి వచ్చేట్టుగా చర్యలు తీసుకోవాలని జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎస్థాని ఉపసర్పంచ్ ముర్తుజా హుస్సేన్ పేర్కొన్నారు. శనివారం వారు మాట్లాడుతూ స్థానిక దిలావార్ బావి వీధి ప్రాంతంలో ఉన్న కాలనీను ఉపయోగంలో ఉండేలా రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టుకూరు ధనుంజయ్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 60సంవత్సరాల క్రితం ప్రభుత్వం పట్టణం నడిబోడ్డున పోలీస్ డిపార్ట్‌మెంటుకు హౌసింగ్ కాలనీ నిర్మించి ఇచ్చినారని ప్రస్తుతం ఆ భవనాలు శిథిలావస్థకు చేరి అపరిశుభ్రంగా ఉండడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వారు తగిన చర్యలు తీసుకొని పాత పోలీస్ హౌసింగ్ కాలనీలను ప్రభుత్వనికి పనికి వచ్చే విధంగా లేక ప్రజలకు పనికి వచ్చే విధంగా పార్కులాంటి సౌకర్యం కల్పిస్తే ఈ ప్రాంతప్రజలకు అనువుగా వుంటుందన్నారు.

బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో శనివారం ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామారావు అధ్యక్షతన హిందూపురం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్, చంద్ర వెంకయ్య, ముజే లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండల బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు ఆవుల సురేష్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా బోగోలు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్‌ను కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకష్ణ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆవుల సురేష్, భీమవరపు మధు మాట్లాడుతూ బాలకృష్ణ మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి లక్కాకుల మాధవరావు, అశోక్ నాయుడు, బాలకృష్ణ అభిమానులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన సమ్మర్ క్యాంప్

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని గంగపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మే 1వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు ఆ పాఠశాల వ్యాయాయ ఉపాధ్యాయులు షేక్ ముజీర్ ఆధ్వర్యంలో సుమారు 60 మంది క్రీడాకారులకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ శనివారంతో ముగిసింది. ఈ సమ్మర్ క్యాంప్‌లో వాలీబాల్, కోకో వంటి క్రీడలపై శిక్షణ ఇచ్చారు. క్రీడా శిక్షణ పొందిన క్రీడాకారులకు డిఎస్ఎ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను బహూకరించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్‌కె ముజీర్‌కు సీనియర్ వాలీబాల్ ప్లేయర్ ఎం.దిలీప్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కంసాని గోపి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆనం వ్యాఖ్యలపై వైసిపి ధ్వజం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పార్టీలు మారుతూ, మారే సమయంలో అధికార పార్టీలను విమర్శిస్తూ సీనియర్ రాజకీయ నాయకునిగా భావితరాలకు ఏం చెప్పదల్చుకున్నారని మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఉద్దేశించి చేజర్ల మండల వైసిపి నాయకులు అన్నారు. శనివారం చేజర్ల మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాను పాదయాత్ర నిర్వహిస్తున్న సమయంలోనే ప్రజలందరి కష్టాలు తెలుసుకుని నవరత్నాల పేరుతో మేనిఫెస్టోని సిద్ధం చేసుకుని ప్రజల ముందుకు వచ్చారన్నారు. ఆ సమయంలో పార్టీలో చేరిన వారిని పెద్దలుగా భావించి వెంకటగిరి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించే అవకాశం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేశారని, నాలుగేళ్ల పాటు అధికారంలో ఉండి పార్టీ వీడి వెళ్తూ ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడం తగదన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న సమయంలో మీరు చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసునని, అంతటి అధికారంలో ఉండి కూడా సంగం వద్ద పెన్నా బ్యారేజీ



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

నిర్మాణం ఎందుకు పూర్తి చేయలేకపోయారని, హైలెవల్ కెనాల్ నిర్మాణం ఎందుకు నత్తనడకన సాగించారని ప్రశ్నించారు. ఇప్పుడు వచ్చిన ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదంటూ విమర్శించడం ఆనం స్థాయికి తగదని తెలిపారు. ముఖ్యమంత్రి అభివృద్ధి అందించే తెలిసేలా చేశారన్నారు. మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి హఠాన్మరణంతో వారి కుటుంబం నుంచి వచ్చి శాసనసభ్యునిగా గెలుపొందిన మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్న బాటలోనే నడుస్తూ ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తున్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గానికి శాసనసభ్యులుగా ఎన్నికైన మేకపాటి గౌతమ్ రెడ్డి ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, ప్రతి మండల కేంద్రాన్ని అభివృద్ధి చేశారని, జాబ్‌మేళాలు ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. ఇప్పటికే అనేక జాబ్‌మేళాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాను ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా ప్రజలకు అందించేస్తూ ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో చేయని విధంగా అభివృద్ధి, సంక్షేమం రాష్ట్రంలో అమలవుతుందన్నారు. పార్టీ నచ్చకుంటే వెళ్లిపోవచ్చునని, వెళ్లిపోయే సమయంలో ఇలా విమర్శలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, జెడ్‌పిటిసి వీర్ల పార్థసారథి, నాయకులు పూనూరు గంగాధర్ రెడ్డి, మైనారిటి నాయకుడు రఫీ, మదమంచి వెంకటరత్నం, తిరుపతినాయుడు, రవీంద్రనాయుడు, తేళ్ల శేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకట రెడ్డి, ఆనంద్ రెడ్డి, నోటి సుందర రామిరెడ్డి, వెంకటేశ్వర్లునాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబుయాదవ్

ఆనం మద్దతు శుభపరిణామం

ప్రజాశక్తి-ఉదయగిరి

వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణ రెడ్డి టిడిపి కార్యాలయం రావడం నారా లోకేష్ బాబు పాదయాత్రకు మద్దతు తెలపడం శుభపరిణామమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ పి.చెంచలబాబు పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆనం రాకతో జిల్లాలో జిల్లాలో టిడిపి మరింత బలోపేతం అవుతుందని, అనేకమంది వైసిపి నాయకులు టిడిపిలో చేరికకు సిద్ధంగా ఉన్నారన్నారు. భవిష్యత్తులో వైసిపి ఖాళీ అవుతుందని చంద్రబాబు నాయకత్వంపై అనేకమంది ఆకర్షణగా అవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి సంక్షేమం రాజధాని లేకుండా పోయిందని, ప్రజలు నాయకులు రాష్ట్రానికి సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందన్నారు. టిడిపికి పూర్వ వైభవం వస్తుందని 2024 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని పేర్కొన్నారు. నారా లోకేష్ జిల్లా పర్యటన అందరూ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిహెచ్ బయన్నయాదవ్, వెంకటస్వామి, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

అభివృద్ధి చూపిస్తాం.. : వైసిపి

ప్రజాశక్తి-దగదర్తి

బిజెపి జిల్లా అధ్యక్షుడు భరత్‌కు దగ్గరుండి అభివృద్ధి చూపిస్తాం రమ్మంటూ ఎంపిపి తాళ్లూరి వెంకట ప్రసాద్ నాయుడు సవాలు విసిరారు. శనివారం ఆయన తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎంఎల్ఎపై అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఎంపిటిసి, సర్పంచి, వార్డు మెంబర్‌గా గెలవలేని భరత్‌కు బిజెపి జిల్లా అధ్యక్ష పదవి ఏ విధంగా ఇచ్చారో అర్థం కావడం లేదన్నారు. అంతేగాక ఉద్యోగాలు ఇస్తామని ఎంతో మంది నిరుద్యోగులు దగ్గర డబ్బులు దండిన వ్యక్తివి కాదా అని ప్రశ్నించారు. మండలంలో ఐటెంపాడు, మారెళ్లపాడు, శ్రీరామపురం, ఉప్పలపాడు, దగదర్తి అనేక చోట్ల రోడ్లు పెద్దపెద్ద గుంటలతో దర్శనమిస్తూ ఉన్నాయని ఇప్పుడు కావలి నియోజకవర్గం రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిగా సర్వతో రోడ్లు వేసినట్లు తెలిపారు. పల్లెల్లో కూడా అభివృద్ధి ఏ విధంగా ఉందో ఒక్కసారి వచ్చి చూసి మాట్లాడు భరత్ ఇంకొకసారి ఎంఎల్ఎ గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు. అనంతరం పోలీస్ హౌసింగ్ బోర్డు డైరెక్టర్ టి అనిల్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి అంటే తమకు గౌరవమని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారుల నుండి నరేంద్ర మోడీ దేశాన్ని ఏ విధంగా అభివృద్ధి చేస్తున్నాడో అందరూ చూస్తున్నామన్నారు. బిజెపి ఏ విధంగా భరత్‌ను పార్టీలో ఉంచిందో అర్థం కావడం లేదన్నారు. అవినీతికి కేరాఫ్ భరత్ అని వాపోయారు. కావలి నియోజకవర్గం ఎంఎల్ఎగా రెండుసార్లు గెలుపొందారని మూడోసారి కూడా గెలస్తాడని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పెనుమలి వివేక్ రెడ్డి, ఇండ్ల వెంకటసుబ్బయ్య, చింతనబోయిన వెంకటేశ్వర్లు, వేముల ఆదిశేషయ్య, ఉప ఎంపిపి వట్టికాయల తిరపతయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

'కాకర్ల' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-ఉదయగిరి

కాకర్ల ట్రస్ట్ అధినేత టిడిపి నాయకులు కాకర్ల సురేష్ ఉచిత సేవలు అభినందనీయమని సున్నంవారిచింతల గ్రామస్తులు తెలిపారు. శనివారం మండల పరిధిలోని సున్నాం వారి చింతల గ్రామంలోని బస్టాండ్ సెంటర్ సంజీవనీ ఆరోగ్య రథం సేవలను అందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మహిళలు మాట్లాడుతూ సంజీవనీ ఆరోగ్య రథం, అన్న క్యాంటీన్, మజ్జిగ చలివేంద్రాలు నియోజకవర్గం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ 21వ రోజు సంజీవని ఆరోగ్య రథం సున్నంవారిచింతల గ్రామంలో అనారోగ్య సమస్యలు ఉన్న 119 మంది గ్రామస్తులను డాక్టర్ వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఈసీజీ రక్త పరీక్షలు చేసి అలాగే 65 మంది కంటి చూపు సమస్యలకు చికిత్స అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారన్నారు. 43వ రోజు అన్న క్యాంటీన్‌తో 590 మంది తమ ఆకలిని తీర్చి 61వ రోజు చలివేంద్రంతో మరో 730మంది తమ దాహమును తీర్చుకొన్నట్లు ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు.

పొణకా కనకమ్మ జీవితం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-కావలి

సామాజిక సేవా రంగంలో పనిచేసే మహిళలకు తరగని స్ఫూర్తి పొణకా కనకమ్మ అని కావలి రెడ్‌క్రాస్ మహిళా విభాగం కన్వీనర్, ప్రముఖ మహిళా రక్తదాత పార్వతిశంకర్ పేర్కొన్నారు. టీం సేవియర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ రక్తదాతల దినోత్సవాలలో భాగంగా, జిల్లాకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు పొణకా కనకమ్మ 132వ జయంతి సందర్భంగా శనివారం రెడ్‌క్రాస్ భవనంలో మహిళలతో రక్తదానం, సీనియర్ మహిళా రక్తదాతలకు సన్మానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతిశంకర్ మాట్లాడుతూ పొణకా కనకమ్మ తన జీవితాన్ని, ఆస్తులను సమాజసేవకు, స్వాతంత్ర్య పోరాటానికి అంకితం చేశారని, పినాకిని గాంధీ సత్యాగ్రహ ఆశ్రమం, కస్తూర్బా విద్యాసంస్థలు స్థాపించారని,



రక్తదాతలకు సత్కారం చేసిన దృశ్యం

జమీన్ రైతు పత్రిక ఏర్పాటుకు సహకరించారని తెలిపారు. వారికి భారతరత్న ఇవ్వాలని కోరారు. సీనియర్ మహిళ రక్తదాతలు పార్వతిశంకర్, స్వర్ణలత, ఉమాశర్మ, షమారహీం, పద్మావతి, శేషమ్మ, వల్లూరమ్మలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేఘన, స్వర్ణలతలు ఆలపించిన సామాజిక గీతాలు సభికులను అలరించాయి. కార్యక్రమంలో టీం సేవియర్స్ సభ్యులు కీర్తి, పూజిత, ప్రేక్ష, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

'సంయుక్త' ఆధ్వర్యంలో అంత్యక్రియలు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం పరిసరప్రాంతమైన బుడంగుంట కోళ్లఫారం దగ్గర రోడ్డుపై పూరి పాక వేసుకోని జీవనం సాగిస్తున్న నిరుపేద గిరిజనుడు రాపూరి.నరసింహ (32) అనారోగ్యం కారణంగా 9వ తేదీన చనిపోయాడు. శనివారం సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో సంస్థ సభ్యుల సహకారంతో రాపూరి.నరసింహకు అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంధం ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ రాపూరి.నరసింహంకు అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో శవం ఉబ్బిపోయి దుర్వాసన వెదజల్లుతూ ఉండటంతో చుట్టు పక్కల వారు సంయుక్త సేవాసంస్థను ఆశ్రయించినట్లు తెలిపారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర తమ సంస్థ సభ్యులకు అతని పరిస్తితి తెలియజేసిన వెంటనే స్పందించి సహాయం అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులను అభినందించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నరసింహం గురించి



అంత్యక్రియలు నిర్వహిస్తున్న 'సంయుక్త' సభ్యులు

తెలియజేసిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన సంస్థ సభ్యులు గంధం ప్రసన్నాంజనేయులు, ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు, ఎమ్.పరమేశ్వరి, శాంతి వర్ధన్, తన్నీరు.రవికుమార్, జెవి శారద, షేక్.మంజాన్ బీ, కె.మానస, నల్లపరెడ్డి సాయిసౌమ్యరెడ్డి, ప్రశాంతిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నరసింహాంకు భార్య, ఒక బిడ్డ, తల్లి ఉన్నారు. గిరిజనుడైన నరసింహా మట్టి పనికి వెళ్లి తనకుటుంబాన్ని పోషించేవాడు. సంపాదించే యాజమాని అనారోగ్యం కారణంగా మరణించడంతో వారి కుటుంబానికి దిక్కు లేకుండా పోయిందని భార్య, తల్లి ఆ వేదనను వ్యక్తంచేస్తూ ఉన్నారు.

ప్రయాణికులకు తీరని ట్రాఫిక్ కష్టాలు

ప్రజాశక్తి-అల్లూరు



కొడవలూరు రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ కష్టాలు ఎదురుకుంటున్న ప్రయాణికులు

మండల వాసులు వివిధ పనులపై నెల్లూరు, రాజుపాలెం, బుచ్చిరెడ్డిపాలెం వెళ్లాలంటే ట్రాఫిక్ కష్టాలతో కొట్టుమిట్టాడుతున్నారు. గత కొద్ది నెలల నుండి టపాతోపు గేటు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణంలో ఉన్నందున ప్రయాణాలు సాగించాలంటే అనేక కష్టాలు పడుతున్నారు. టూ వీలర్ నుండి భారీ వాహనాల సైతం కొడవలూరు రైల్వే గేట్ పై వెళ్లవలసి ఉంది. కాగా మరోమార్గం లేకపోవడంతో ట్రాఫిక్‌లో ఇరుక్కుపోతున్నారు. వాహనాలు రద్దీ ఎక్కువవడంతో మండుటెండలో వాహన చోదకులు విలవిలలాడుతున్నారు. రోడ్డుకి ఇరువైపులా మార్జిన్ లేనందున నిత్యం ట్రాఫిక్ జామ్‌తో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నామని తెలుపుతున్నారు. ఇప్పటికే అధిక డిగ్రీలతో విపరీతంగా ఎండలు కాస్తున్న నేపథ్యంలో రైల్వే గేటు వద్ద పడిగాపులు కాస్తూ ఎండను సైతం లెక్కచేయకుండా నిరీక్షిస్తున్నారు. వైద్యం కోసం వెళ్లే అనేకమంది అలాగే ఉద్యోగులు కార్యాలయాలకు సకాలంలో చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి నిర్మాణం చేసేటప్పుడు ముందస్తుగా రోడ్డును వెడల్పు చేసి గోతులకు మరమ్మతులు చేపట్టి ఉంటే బాగుండేదని పలువురు వాపోతున్నారు. త్వరలో ట్రాఫిక్ కష్టాలు తీరాలని ప్రయాణికులు కోరుతున్నారు.



టపాసుల గోడౌన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న విఆర్ టపాసుల గోడౌన్‌ను సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.గిరిబాబు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌పి ఆదేశాల మేరకు పట్టణంలోని పలు టపాసుల గోడౌన్‌లను తనిఖీలు చేపట్టామన్నారు. అనుమతులు లేకుండా గోడౌన్‌లలో టపాసులు నిలువలు చేస్తే వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని ఆయన యజమానులను హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, విఆర్ఓలు జాఫర్, వెంకటరమణయ్య, అగ్నిమాపక సిబ్బంది ఫిరోజ్, యజమాని పాల్గొన్నారు.

ఇంట్లో చోరీ

ప్రజాశక్తి-సంగం

ఇంటి యజమానులు మిద్దె పైన నిద్రిస్తుండగా అర్ధరాత్రి ఇంట్లో చొరబడి 14 సవర్ల బంగారం, లక్షా 80 వేల నగదు చోరీ చేసిన ఘటన అర్ధరాత్రి చెన్నవరప్పాడు గ్రామంలో చోటుచేసుకుంది. దాంతో బాధితుడు బాల కొండయ్య పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న సిఐ రవి నాయక్, ఎస్ఐ నాగార్జున రెడ్డి వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి బిట్రగుంట

బోగోలు మండలం నాగులవరం పంచాయతీ ఎస్‌సి కాలనీలో శనివారం పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లుగా బిట్రగుంట ఇన్‌ఛార్జి ఎస్ఐ ఆదిలక్ష్మి తెలిపారు. వారి వద్ద నుండి రూ.2,100 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని, గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు ఎక్కడ జరుగుతున్న వెంటనే 100 నెంబరుకు కానీ, బిట్రగుంట పోలీస్ వారికి తెలియజేయాలని, సమాచారం తెలియజేసిన వారి పేర్లను కోపంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో బిట్రగుంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధించాలని వినతి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలో ప్లాస్టిక్ నిషేధంపై చర్యలు తీసుకోవాలని ఎపి కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు తహశీల్దార్ ఆనంద్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రెసిడెంట్ దండు జాన్సన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ఎక్కువై పర్యావరణానికి ఇబ్బందికరంగా మారి ప్లాస్టిక్ కవర్లు వాటర్ బాటిల్స్ ఎక్కడంటే అక్కడ వేస్తున్నారన్నారు. ప్లాస్టిక్‌పై ముందుగా మండలం కేంద్రంతో పాటు అన్ని ప్రాంతాల్లో ఉన్న చిల్లర దుకాణాలు, వ్యాపారస్తులను పిలిపించి, ఒక సదస్సు నిర్వహించి ప్లాస్టిక్‌పై కలిగే నష్టాలు, అనర్థాలు వివరించాలన్నారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తల రత్నయ్య, సెక్రటరీ సయ్యద్ కరిముల్లా పాల్గొన్నారు.

నేడు 'యువగళం' జయప్రదానికి సమీక్ష

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు చేస్తున్న 'యువగళం' పాదయాత్ర 13న ఆత్మకూరు నియోజకవర్గంలోనికి వస్తున్న సందర్భంగా తగు ఏర్పాట్లు చేసే నిమిత్తం ఆదివారం సాయంత్రం 4గంటలకు శ్రీధర్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీమంత్రి, ఎంఎల్ఎ ఆనం రామనారాయణ రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర యాదవ్, నెల్లూరు పార్లమెంటు కోఆర్డినేటర్ బిసి జనార్దన్ రెడ్డి, ఎంఎల్‌సి రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీ, కన్నబాబు, నియోజకవర్గ పరిశీలకులు బుల్లెట్ రమణ, చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొంటారనానరు. కార్యక్రమానికి టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు.

వేడెక్కిన జిల్లా రాజకీయం

ప్రజాశక్తి-నెల్లూరు

వేసవి కాలంలో ఉష్ణాగ్రత రికార్డు స్థాయిలో నమోదు అవుతు ప్రజలు విపరీతమైన ఉక్కపోతలకు గురై ఉక్కిరి బిక్కిరి అవుతున్న తరుణంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జిల్లాలో రాజకీయ సమీకరణలు రోజు రోజుకు మారుతున్నాయి. అధికార పార్టీకి చెందిన రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తనపై నమ్మకం లేని చోట తాను మనగలలేనంటూ ప్రభుత్వంపై ప్రత్యేక్ష ఆరోపణలు చేస్తూ ప్రభుత్వానికి దూరం జరిగారు. అవకాశం కోసం చూస్తున్న వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తమదైన శైలిలో పార్టీని ఇరుకునపెట్టే విధంగా విమర్శలు చేస్తూ తమ స్వరాన్ని ప్రజలకు వినిపించారు. ఈ ముగ్గురు ఎంఎల్ఎలు టిడిపి పార్టీ కి చేరువ అవుతున్నారని, అసెంబ్లీ ఎన్నికల సమయానికి వైసిపి పార్టీని విడతారని రాజకీయ విశ్లేషకులు భావించారు. అయితే ఇటీవల కేంద్ర ఎన్నికల కమిషనర్ నాలుగు రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికల నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఎపి రాష్ట్ర రాజకీయం కూడా ఒక్కసారిగా వేడెక్కింది. టిడిపి రాష్ట్రా నాయకులు జిల్లాలోని రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి స్వగృహానికి వెళ్లి టిడిపిలోకి సాధరంగా ఆహ్వానించడం, నాయకులు ఆహ్వానించిందే తడువుగా పార్టీ చేరేందుకు ముహూర్తం సైతం నిర్ణయించడం జరిగిపోయింది. ఇదిలా ఉంటే ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి నేరుగా యువగళం పేరుతో రాష్ట్రంలో పాదయాత్ర చేస్తున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబును నేరుగా కలవడంతో ఒక్కసారిగా జిల్లా రాజకీయం వేడెక్కింది. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో జరిగే యువగళ పాదయాత్ర కార్యక్రమానికి ఇన్‌ఛార్జిగా ఆనం రాంనారాయణరెడ్డిని ఇన్‌ఛార్జిగా ప్రకటించడం, రూరల్ నియోజకవర్గ పరిధిలో జరిగే యువగళం పాదయాత్ర కార్యక్రమానికి ఇన్‌ఛార్జి బాధ్యతలను కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అప్పగించడం చకచకా జరిగిపోయాయి. కృష్ణపట్నం పోర్టులో పనిచేస్తున్న కార్మికులకు అదాని యాజమాన్యం ఇంక్రిమెంట్స్, బోనస్‌లు ప్రకటించడంలో పక్షపాత ధోరణి అవలంభిస్తుందని, తమకు అన్యాయం జరిగిందని కార్మికులు, ఉద్యోగులు మెరుపు సమ్మెకు దిగారు. కార్మికులు తమకు యాజమాన్యం అన్యాయం చేసిందని సమ్మెబాట పట్టారని తెలిసిన వెంటనే బుజ్జగించే ప్రయత్నాలు ముమ్మరం చేసి వారం రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీనిచ్చి కార్మికులకు నమ్మబలికింది. వారం రోజుల్లోగా యాజమాన్యం కార్మికుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని ప్రకటించింది. కార్మికులు ఆందోళన బాటపట్టనున్నట్లు సంకేతాలు అందడంతో సిఐటియు జిల్లా కమిటీ కార్మికులు చేపట్టే ఆందోళనకు తమ సంఘీభావం ఉంటుందని ప్రకటిం చింది. కార్మిక సంఘాలు ఏకమవుతున్న తరుణంలో పోర్టు యాజమాన్యం ఆలోచనలో పడిపోయింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు చేసిన వాగ్దానాలు అమలు చేయడంలో, విభజన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఈ క్రమంలో విశాఖలో పర్యటించనున్న బిజెపి నాయకులు అమిత్‌షా పర్యటనను అడ్డుకుంటా మంటూ వాపక్షాల కేంద్ర కమిటీలు ప్రకటనలు విడుదల చేశాయి. ఈ ప్రకటనలకు అనుగుణంగా సిపిఎం, సిపిఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నగరంలో సైతం నిరసన కార్యక్రమాలు చేయనున్నట్లు పిలుపునిచ్చాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వ నేతలు, ప్రతిపక్ష పార్టీలు టిడిపి, జనసేన పార్టీలకు చెందిన నాయకులు ప్రధాని మోడీతో చర్చలు నిర్వహించి ప్రభుత్వమే విశాఖస్టీల్ ప్లాంట్‌ను నిర్వహించే విధంగా ఒప్పించాలన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశాయి.

వీక్షణం